నేటి సుదీక్ష
సమాజానికి సరైన దృక్పథం
SUDIKSHA TELUGU DAILY తెలుగు దినపత్రిక
netisudiksha.online
హనుమకొండ సంపుటి 01 సంచిక 51 గురువారం ,జూలై 09, 2026 , పేజీలు - 4 వెల : 2.00 PRGI NO : TGTEL/26/A3170

**మంచిమాట**

మంచి మనుషులు వీధి దీపాల లాంటివారు. వారివల్ల నడిచే దూరం తగ్గదు కానీ దారి అంతా వెలుతురు పరుచుకుంటుంది. అందువల్ల తేలికగా గమ్యాన్ని చేరగలుగుతాం.

**విలేకరులు కావలెను**

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న నేటి సుదీక్ష దినపత్రికలో,బ్యూరో, మండలాల రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయిల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 9542637300

# కేసీఆర్ కు రేవంత్ ఓపెన్ ఆఫర్

## ఇలా చేస్తే, మూడేళ్లు మీకే అప్పగిస్తాం..!!

**హైదరాబాద్, జులై 8:**తెలంగాణ రాజకీయాలు ఆసక్తి కరంగా మారాయి. ముఖ్యమంత్రి రేవంత్ వ్యూహం మార్చారు. తన పార్టీ నేతలను అప్రమత్తం చేస్తూనే... ప్రత్యర్థి పార్టీల పై గురి పెట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టు పైనా బీఆర్ఎస్ నేతలను మరోసారి టార్గెట్ చేసారు. తాజాగా కేటీ ఆర్ చేసిన వ్యాఖ్యలకు స్పందనగా సీఎం రేవంత్ ఇదే అంశం పై మాజీ సీఎం కేసీఆర్ కు ఓపెన్ ఆఫర్ ఇచ్చారు. అసెంబ్లీకి వచ్చి ప్రాజెక్టు పైన కన్విన్స్ చేస్తూ మూడేళు బ్యారేజ్ లు అప్పగిస్తానని ప్రకటించారు. దీంతో, ఇప్పుడు కేసీఆర్ స్ప ందన ఏంటనేది ఆసక్తి కరంగా మారుతో ంది .బీఆర్ఎస్ నేతల పైన సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు చేసారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు త్రయం ఆర్థిక ఉగ్రవాదులని వ్యాఖ్యానించారు. బీఆ ర్ఎస్ హయంలో రూ.8.21 లక్షల కోట్ల అప్పులు చేశారని ఆరోపించారు. రూ.38 వేల కోట్లతో పూర్తికావాల్సిన కాళేశ్వరం ప్రాజెక్టును రూ.1.21 లక్షల కోట్లకు




చేర్చారని విమర్శించారు. రూ.1.02 లక్షల కోట్ల చెల్లింపులు చేసిన తర్వాత ప్రారంభించిన మూడేళ్లలోనే ఆ ప్రాజెక్టు కూలేశ్వరంగా మారిందని చెప్పు కొచ్చారు.కాళేశ్వరంపై చర్చ పెట్టాలని కోరుతూ కేసీఆర్ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని డిమాండ్ చేశారు. తనకు ఎందుకు బ్యారేజీలు అప్పగించాలో కేసీఆర్ సభకు చెప్పి మెప్పించగలిగితే 3 బ్యారేజీలను ఆయనకు అప్పగించడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. వారం రోజులు కాదు, మూడేళ్లు అప్పగిస్తామని, ఎల్ అండ్ టీతో పాటు ఇతర కాంట్రాక్టర్లను తొలగించి, మేజర్ కాంట్రాక్టర్ కింద కేసీఆర్‌కు బ్యారేజీలు అప్పగిస్తామని ప్రకటి ంచారు.కేసీఆర్ స్పందిస్తారా.. కాంట్రాక్టర్లను 60సీ కింద టర్మినేట్ చేసి బ్యారేజీలు అప్పగి స్తామని, కేసీఆర్ తనకు కావాల్సిన వాళ్ల ందర్నీ పెట్టుకొని పని చేయాలని సవాల్ విసిరారు. కేసీఆర్ వాదనలో బలం ఉంటే, ఏ తప్పుకు పాల్పడకపోతే సభకు రావాల న్నారు. ఉభయ సభల సం యుక్త సమావేశం పెట్టడానికైనా సిద్ధంగా ఉన్నానని ముఖ్యమంత్రి ప్రకటించారు. సాగునీటి నిపుణులను, అడ్వకేట్ జనర ల్‌ను సభలోకి పిలిచి మరీ చర్చ పెడదామన్నారు. కేసీఆర్ కట్టిన ప్రాజెక్టులు వినియోగిస్తున్నామని. సచివాలయాన్ని కూడా వాడుకుంటున్నామని, ఆయన పథకాలన్నీ కొనసాగిస్తున్నామని చెప్పారు.

### తెలంగాణలో పెట్టుబడులకు కెనడా ఆసక్తి..

# సీఎం రేవంత్‌తో హైకమిషనర్ భేటీ



**హైదరాబాద్, జులై 8 :** కెనడా హైకమిషనర్ క్రిస్ కూటర్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈరోజు (బుధవారం) సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. సీఎం నేతృత్వంలోని తెలంగాణ బృందం కెనడాలో పర్యటించాలని ప్రతినిధులు ఆహ్వానం పలికారు. తెలంగాణ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌కు కెనడా కంపెనీలకు సీఎం ఆహ్వానం పలికారు. తెలంగాణలో పెట్టుబడులు పెంచేందుకు కెనడా ప్రతినిధులు ఆసక్తి చూపించారు. మూసీ రివర్‌ఫ్రంట్, మెట్రో విస్తరణ, ఫ్యూచర్ సిటీపై కెనడా ప్రతినిధులతో సీఎం కీలక చర్చలు జరిపారు.హరిత ఆర్థిక వ్యవస్థ, సౌర విద్యుత్ రంగాల్లో కెనడా సహకారం కోరారు సీఎం. హైదరాబాద్‌లో కెనడా యూనివర్సిటీల మల్టీ-క్యాంపస్ ఏర్పాటు ప్రతిపాదన చేశారు. ఐటీ, లైఫ్ సైన్సెస్, డిఫెన్స్, ఏరోస్పేస్‌లో తెలంగాణ పురోగతిని ముఖ్యమంత్రి వివరించారు. తెలంగాణపై కెనడా కంపెనీల విశ్వాసం పెరుగుతోందని సీఎం రేవంత్, క్రిస్ కూటర్ తెలిపారు. ఉద్యోగాల కల్పన, పెట్టుబడుల ఆకర్షణలో తెలంగాణను హైకమిషనర్ ప్రశంసించారు. ఇంధనం, పట్టణాభివృద్ధి, డిఫెన్స్ రంగాల్లో కెనడా ట్రేడ్ డెలిగేషన్ త్వరలో తెలంగాణకు రానుందని వివరించారు. తెలంగాణ అభివృద్ధికి అన్నివిధాలా సహకరిస్తామని కెనడా ప్రతినిధులు హామీ ఇచ్చారు.సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన అంతర్జాతీయ ప్రతినిధులు కలిశారు.

# కొత్త కేటాయింపు కాదు'..

## తాడిచర్ల కోల్ బ్లాక్ కేటాయింపుపై భట్టి క్లారిటీ

**హైదరాబాద్, జులై 8:** సింగరేణికి తాడిచర్ల కోల్ బ్లాక్ -2 కేటాయించినట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారని.. కానీ వాస్తవాలు దాచిపెట్టి వేరేలా చిత్రీకరించడం సరికాదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈ రోజు( బుధవారం) మీడియాతో మాట్లాడుతూ.. 2013 సెప్టెంబర్ 16న ఈ కోల్ బ్లాక్‌ను ఆనాటి యూపీఏ ప్రభుత్వం సింగరేణికి కేటా యి ంచిందని గుర్తుచేశారు. ఇప్పుడు కొత్తగా కోల్ బ్లాక్ కేటాయించినట్లు చెప్పడం ఏంటి అని ప్రశ్నించారు. మైనింగ్ లీజుకు దరఖాస్తు చేస్తే ఇన్నాళ్లూ పెండింగ్‌లో పెట్టారని.. ఎమ్ఎ మ్‌బీ ఆర్ యాక్ట్ రాకముందే ఈ బ్లాక్‌ను సింగరేణికి



కేటాయించారని తెలిపారు.కేంద్ర మంత్రులను కలిసి చరిత్ర మొత్తం వివరించామని భట్టి అన్నా రు. రాష్ట్రం నుంచి కొట్లాడి ఈ మైనింగ్ లీజుకు తెచ్చుకున్నామన్నారు. ట్రైబల్ ఏరియాలో ట్రైబల్స్ లేదా ప్రభుత్వ సంస్థలు మాత్రమే పని చేయాలని.. ప్రైవేట్ కంపెనీలు పని చేయ డానికి అవకాశం లేదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా సత్తుపల్లి బ్లాక్ 3, కోయగూడెం బ్లాక్3కు టెండర్ వేశారని అన్నారు. బీఆర్ఎస్ బినామీలు ఆక్షన్‌లో పాల్గొని వాటిని దక్కిం చుకున్నారన్నారు. ఇన్నాళ్లూ సింగరేణికి తాడి చర్ల కోల్ బ్లాక్ లీజుకు ఇవ్వకపోవడం వల్ల వేల కోట్ల నష్టం జరిగిందని చెప్పుకొచ్చారు. గోదావరి పరిసరాల్లోని కోల్ బ్లాక్స్ అన్నింటినీ సింగరేణికి కేటాయించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు.

### ఆ ఒప్పందం బయటపెడితే రాజీనామాకు సిద్ధం..

# సీఎం రేవంత్‌కు హరీశ్ సవాల్

**హైదరాబాద్, జులై 8:** కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెగిటివ్ మైండ్‌సెట్‌తో ఉన్నారని మాజీ మంత్రి హరీశ్ రావు వ్యాఖ్యానించారు. ఈరోజు(బుధవారం) మీడియాతో మాట్లాడుతూ.. సీఎం, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. కన్నెపల్లి మోటార్లు ఆన్ చేయమంటే ఎన్‌డీఎస్‌ఏ సాకు చెబుతున్నారని.. మరి సమ్మక్క బ్యారేజీ మోటార్లు ఎందుకు ఆన్ చేయడం లేదని ప్రశ్నించారు. ఈ నిమిషానికి సమ్మక్క బ్యారేజీ దగ్గర లక్ష క్యూసెక్కుల ప్రవాహం ఉందని చెప్పుకొచ్చారు. గోదావరి నీళ్లు తీసుకోవాలన్న కనీస సోయి లేదని విరుచుకుపడ్డారు. చెరువులు నింపుకునే అవకాశం ఉన్నా.. నింపడం లేదన్నారు. వరంగల్ జిల్లాలో 90 శాతం చెరువులు ఎండిపోయాయని, దేవాదుల మోటార్లు పూర్తిస్థాయిలో నడపడం లేదని తెలిపారు. మోటార్లు ఆన్ చేయకుండా.. నీళ్లను దిగువకు వదులుతున్నారని అన్నారు. గురుదక్షిణగా తెలంగాణ నీటిని ఏపీకి వదులుతున్నారని ఆరోపిం చారు .అబద్ధాల్లో రేవంత్‌ను మించినవారు లేరు..కాంగ్రెస్‌ది నేరపూరిత నిర్లక్ష్యమని మాజీ మంత్రి విమర్శలు గుప్పించారు. నీళ్లు ఉండి కూడా లిఫ్ట్ చేయకపోవడం క్రిమినల్ నెగ్లిజెన్స్ అంటూ వ్యాఖ్యానించారు. క్రిమినల్



నెగ్లిజెన్స్‌కు పాల్పడిన రేవంత్, ఉత్తమ్‌ను ఉరితీసినా తప్పులేదన్నారు. అబద్ధానికి ప్యాంటు షర్ట్ వేస్తే సీఎం రేవంత్ అని.. అబద్ధాల్లో ఆయనను మించినవారు లేరంటూ దుయ్యబట్టారు. నిన్నటి రేవంత్ ప్రసంగంలో సొల్లు తప్ప.. నిజం లేదని అన్నారు. తుమ్మిడిహెట్టికి అనుమతులున్నాయని అబద్ధాలు చెప్పారని.. అనుమతులుంటే తట్టెడు మట్టి ఎందుకు తీయ లేదని నిలదీశారు. 8 ఏళ్లు కేంద్రం, ప్రశ్నించారు.

### ఆ మంత్రుల పై రేవంత్

# డిసైడ్ అయ్యారా..!?




**హైదరాబాద్, జులై 8:**తెలంగాణలో కొందరు మంత్రుల తీరు పార్టీకి సమస్యగా మారుతోంది. తమ శాఖల నిర్వహణ కంటే వివాదాలకు ప్రాధాన్యత ఇస్తున్నారనే అభి ప్రాయం వినిపిస్తోంది. వారిలో ఇద్దరి విష యంలో ఇప్పటి కే పార్టీ అధినాయకత్వం ఆగ్ర హం గా ఉంది. మరి కొంత సమయం ఇచ్చి నిర్ణయం తీసుకోవాలనే ఆలోచన చేసింది. అ యినా, వారిలో మార్పు కనిపించటం లేదనే అభిప్రాయం పార్టీ లో వినిపిస్తోంది. దీంతో.. వారిని ఇక ఉపేక్షించకుండా చర్యలకు సీఎం రేవంత్ సమాయత్తం అవుతున్నట్లు పార్టీలో పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోందిరేవంత్ కేబినెట్ లో కొందరి వ్యవహార శైలి వివాదాస్పదంగా మారుతోంది. కేబినెట్‌లో సీనియర్లుగా చెప్పుకొనే వారు తోచింది తాము చేసుకుంటూ పోతుండటంతో అనేక సమస్యలు వస్తున్నాయి. కేబినెట్ లోని మంత్రుల తీరు కారణంగా ప్రభుత్వం ఇబ్బందుల్లో పడుతోందనే వాదన బలంగా వినిపి స్తోంది. పలు కేబినెట్ సమావేశాల్లో సీఎం రేవంత్ క్లాస్ తీసుకున్నా వారిలో మార్పు రావటం లేదు. అంతర్గతంగా చర్చించాల్సిన అంశాల పైన ఓపెన్ గా ఆగ్రహం వ్యక్తం చేయటం.. కేబినెట్ సమావేశాలకు దూరంగా ఉండటం.. సీఎం నిర్ణయాలను తప్పుబట్టే విధంగా వ్యాఖ్యలు చేయటం వంటివి సమస్యగా మారుతున్నాయి.

### ఎన్నికల విజయంపై న్యాయపోరు..

# సీఎం విజయ్‌కు కొత్త చిక్కులు

**తమిళనాడు:** తమిళనాడు ముఖ్యమంత్రి, తమిళగ వెట్రి కళగం(టీవీకే) అధినేత సి.జోసెఫ్ విజయ్‌కు మరో కొత్త సవాలు ఎదురైంది. ఈ ఏడాది ఏప్రిల్‌లో జరిగిన ఎన్నికల్లో టీవీకే విజ యాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై మద్రాస్ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. పెరంబూర్, తిరుచ్చి ఈస్ట్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో టీవీకే గెలుపును ప్రశ్నిస్తూ దాఖలైన పిటిషన్లపై ఈ మేరకు స్పం దించింది న్యాయస్థానం. సీఎం విజయ్, కేంద్ర ఎన్నికల సంఘం మూడు వారాల్లోగా స్పందించాలని ఆదేశిం చింది. అలాగే సదరు పిటిషన్లపై కొన్ని ప్రక్రియాపరమైన అంశాలనూ లేవనెత్తుతూ, వాటిని సరిదిద్దుకోవాలని జస్టిస్ వి.లక్ష్మీనారాయణన్ ధర్మాసనం సూచించింది.పెరంబూర్‌లో విజయ్ చేతిలో ఓడిన డీఎంకేకు చెందిన ఆర్‌డీ.శేఖర్, అదే నియోజకవర్గానికి చెందిన దినేశ్, లక్ష్మీనరసింహన్ అనే మరో ఇద్దరు ఓటర్లతో కలిసి ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. తిరుచ్చి




ఈస్ట్ ఫలితాన్ని సవాల్ చేస్తూ డీఎంకేకు చెందిన ఎస్.ఇనిగో ఇరుదయరాజ్ మరో పిటిషన్‌ను దాఖలు చేశారు. విజయ్ ఎన్నికల ప్రచారంలో చిన్నారులను భావోద్వేగపూరితంగా ఉద్దేశించి, వారి ద్వారా కుటుంబ సభ్యుల ఓట్లను ప్రభావితం చేసేలా ప్రసంగించారని ఆరోపించారు. ఇది ఎన్నికల ప్రచారంలో చిన్నారులను వినియోగించరాదన్న ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు విరుద్ధమని పేర్కొన్నారు. సాక్ష్యంగా చెన్నైలోని వైఎంసీఏ మైదానంలో ఏప్రిల్ 21న విజయ్ ప్రచార ప్రసంగానికి సంబంధించిన వీడియోలను సమర్పించారు. అదే విధంగా ప్రచార గీతాల రూపకల్పనకు సంబంధించిన ఖర్చులను ఎన్నికల వ్యయాల్లో చూపలేదని, ఆస్తుల అఫిడవిట్‌లో ఆదాయపు పన్ను బకాయిల వివరాల్లోనూ వ్యత్యాసాలున్నాయని పిటిషనర్లు ఆరోపించారు. అలాగే ఏప్రిల్ 19న సెయింట్ ఆంటోనీ చర్చిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారన్న అంశాన్నీ ప్రస్తావిం చారు. మరోవైపు.. విల్లివాక్కం ఎమ్మెల్యే, క్రీడాభివృద్ధి శాఖ మంత్రి ఆధవ్ అర్జున్ ఎన్నికల విజయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పైనా హైకోర్టు నోటీసులు జారీ చేసింది. అలాగే తిరువణ్ణామలై ఎమ్మెల్యే ఈవీ.వేలు, టీవీకేలో చేరిన ఎమ్మెల్యే పంపింది.

### హాస్టళ్లు, గురుకులాల మెస్ ఛార్జీల

# పెంపునకు ఏపీ ప్రభుత్వం నిర్ణయం

**అమరావతి, జులై 8 :** హాస్టళ్లు, గురుకులాల మెస్ ఛార్జీలను పెంచాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సంక్షేమ శాఖల మంత్రులతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సచివాలయంలో ఈరోజు (బుధవారం) సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. ప్రస్తుతం ఇస్తున్న ఛార్జీలపై 10 శాతం పెంచుతూ నిర్ణయం తీసుకున్నామని సీఎం పేర్కొన్నారు.ఎంజేపీ స్కూళ్ల శాశ్వత భవనాలకు రూ.500 కోట్ల మంజూరుకు ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. హాస్టళ్లు,



గురుకులాల్లో అన్ని రకాల మౌలిక సదుపాయలు కల్పించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. మెస్ ఛార్జీల పెంపునపై మంత్రి సవిత హర్షం..మెస్ ఛార్జీల పెంపునపై మంత్రి సవిత హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. మెస్ ఛార్జీల పెంపుతో విద్యార్థులకు మరింత నాణ్యమైన పౌష్టికాహారం అందించవచ్చని తెలిపారు. బీసీ హాస్టళ్లు, గురుకులాల్లో విద్యార్థులకు సొంతిళ్లు మాదిరిగా సౌకర్యాలు కల్పిస్తున్నామని మంత్రి సవిత పేర్కొన్నారు.

# ఇరాన్‌తో టైమ్ వేస్ట్..

## సీజ్‌ఫైర్ ఇంతటితో ముగిసింది..

### డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు



**అమెరికా :** ఇరాన్ మధ్య కుదిరిన తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం మూన్నాళ్ల ముచ్చటగానే మిగిలిపోతుందా? అంటే అవుననే సంకేతాలు వస్తున్నాయి. ఈ తరుణంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనతో మరింత గందరగోళం నెలకుంది. ఇరాన్ పాలకులు మూర్ఖులని, వారితో సీజ్‌ఫైర్ టైమ్ వేస్ట్ అని తీవ్రస్థాయిలో ఆయన ధ్వజ మెత్తారు. హర్మూజ్ జల సంధిలో నౌకలపై కాల్పుల ఘటనతో ఇరాన్ తీర రేవులపై అమెరికా విరుచుకుపడింది. దీంతో ఇరు దేశాల మధ్య మాటల యుద్ధం తీవ్రమైంది.ఇరాన్‌తో తాత్కాలిక అవగాహన ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాత్కాలిక శాంతి ఒప్పందం 'ముగిసిపోయిందని' ట్రంప్ ప్రకటించారు. అయితే, చర్చలు కొనసాగింపునకు మాత్రం పేర్కొన్నారు.

నేటి సుదీక్ష
సమాజానికి సరైన దృక్పథం
SUDIKSHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

గురువారం,
జూలై 09, 2026



# కాళేశ్వరం పంపులను వెంటనే ప్రారంభించి రైతులకు సాగునీరు అందించాలి

**:- సీఎం రేవంత్ రెడ్డి డైవర్షన్ రాజకీయాలు మాని ప్రాజెక్టు మరమ్మతులు చేపట్టాలి.**

**:- మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**




**రామగుండం,జులై 8**
వర్షాకాలం ప్రారంభమై నెల రోజులు గడిచినా రాష్ట్రంలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, కాళేశ్వరం ప్రాజెక్టులోని కన్నేపల్లి పంప్‌హౌస్‌ను వెంటనే ప్రారంభించి సాగునీరు విడుదల చేయాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నాయకుడు నడిపెల్లి మురళీధర్‌రావుతో కలిసి ఆయన మాట్లాడారు.రైతులు వర్షాలు కురుస్తాయో లేదో ఎంత విస్తీర్ణంలో సాగు చేయాలనే సందిగ్ధంలో ఉన్నారని,కన్నేపల్లి పంప్‌హౌస్ వద్ద లక్ష క్యూసెక్కుల నీరు అందుబాటులో ఉన్నప్పటికీ ప్రభుత్వం పంపులను ప్రారంభించకుండా నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు.అక్కడి నుంచి అన్నారం,సుందిళ్ల, ఎల్లంపల్లి వరకు నీటిని పంపింగ్ చేస్తే శ్రీరాంసాగర్,మానేరు సహా పలు ప్రాంతాలకు సాగునీరు అందుతుందని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు వెళ్లిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను ప్రభుత్వం పోలీసులతో అడ్డుకుందని, అయినప్పటికీ ప్రాజెక్టును ప్రత్యక్షంగా పరిశీలించి నిరసన తెలిపామని చెప్పారు.ప్రాజెక్టు మరమ్మతులు చేపట్టే అవకాశం ఉన్నప్పటికీ,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను బద్నాం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కావాలనే జాప్యం చేస్తోందని విమర్శించారు.తెలంగాణ ఏర్పాటుకు ముందు రాష్ట్రంలో కరువు,రైతుల ఆత్మహత్యలు, ఆకలి చావులు సాధారణమని, కేసీఆర్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో ప్రతి ఎకరాకు సాగునీరు అందించి తెలంగాణను సస్యశ్యామలం చేశారని అన్నారు.తూర్పుకు ప్రవహించే గోదావరి జలాలను పడమరకు మళ్లించిన అపర భగీరథుడు కేసీఆర్ అని కొనియాడారు.నిండు కుండలా మారిన గోదావరి రైతుల పొలాలకు సాగునీరు,ప్రజలకు తాగునీరు,మత్స్యకారులకు ఉపాధినిచ్చిందని గుర్తు చేశారు. నీళ్లు,నిధులు,నియామకాల ద్వారా తెలంగాణ అభివృద్ధికి కేసీఆర్ కృషి చేశారని పేర్కొన్నారు.మేడిగడ్డ బ్యారేజీలో రెండు మూడు పిల్లర్లలో పగుళ్లు ఏర్పడినప్పటికీ వాటి మరమ్మతులు చేపట్టకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, కేసీఆర్‌కు వచ్చిన పేరును చెరిపివేయాలనే కుట్రలో భాగంగానే గోదావరిని ఎండబెట్టారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు మేడిగడ్డకు మాత్రమే పరిమితం కాదని, ఇతర పంప్‌హౌస్‌లు పనిచేసే స్థితిలోనే ఉన్నాయని,సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలినప్పుడు పనులు నిలిపివేయలేదని, దానికో న్యాయం,కాళేశ్వరంకు మరో న్యాయమా అని ప్రశ్నించారు. కన్నేపల్లి పంప్‌హౌస్ ద్వారా నీటి సరఫరా కొనసాగించవచ్చని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాళేశ్వరం అంశంపై వాస్తవాలను పక్కనబెట్టి కేసీఆర్ అసెంబ్లీకి రావాలంటూ డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని, అవినీతి ఆరోపణల పేరుతో అసలు సమస్యను పక్కదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రైతాంగానికి సాగునీరు అందించినందుకు కేసీఆర్ సంజాయిషీ చెప్పాలా అని ప్రశ్నించారు.బీఆర్ఎస్ నేతలను కన్నేపల్లి పంప్‌హౌస్‌ను సందర్శించకుండా అడ్డుకోవడం ప్రభుత్వ వైఖరికి నిదర్శనమన్నారు.ప్రాజెక్టు మరమ్మతులు చేయడం చేతకాకపోతే తామే చేసి చూపిస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రి హరీశ్‌రావు ఇప్పటికే ప్రకటించారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయిందని,ఎన్ని కుట్రలు చేసినా కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు చేసిన మేలును చెరిపివేయలేదని అన్నారు. నాడు నిండుకుండలా నేడు ఎండిపోయిన గోదావరి పరిస్థితిపై స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నించాలని కోరారు.రైతుల ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వం వెంటనే కన్నేపల్లి పంప్‌హౌస్‌ను ప్రారంభించి సాగునీరు విడుదల చేయాలని,లేకుంటే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమ కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు నడిపెల్లి మురళీధర్‌రావు,మూల విజయారెడ్డి,బొడ్డు రవీందర్, నారాయణదాసు మారుతి, దొమ్మేటి వాసు,అచ్చే వేణు, నూతి తిరుపతి,చింటూ, శ్రావణ్,వకుళ,కిరణ్ జీ, హరికృష్ణ,కొర్రి ఓదెలు,గుంపుల లక్ష్మి, గుర్రం పద్మ,కనకరాజు, సట్టు శ్రీనివాస్,దండే రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త పార్టీకి కట్టుబడి పని చేయాలి



**రాజన్న సిరిసిల్ల జిల్లా/గంభీరావుపేట** బీజేపీ కేంద్ర,రాష్ట్ర,జిల్లా అధ్యక్షుల ఆదేశాల మేరకు మండల స్థాయి బూత్ లెవల్ ఏజెంట్ల (దీూా-2) సమావేశం భాజపా మండలం అధ్యక్షులు కోడె రమేశ్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి జిల్లా ఉపాధ్యక్షులు ాx= సహ ఇంచార్జ్ మల్లారపు సంతోష్ రెడ్డి విచ్చేసి మాట్లాడుతూ పార్టీ బలోపేతం,బూత్ స్థాయి కార్యకలాపాలపై చర్చిస్తూ,రాబోయే ఎన్నికలలో బీజేపీ విజయానికి ప్రతి కార్యకర్త కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు.మండలంలోని ప్రతి బూత్‌ను బలంగా మార్చి,ప్రజల ఓటర్ నమోదు ప్రక్రియలు గుర్తించి పరిష్కరించే దిశగా పార్టీ ముందుకు సాగాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ.మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్.సర్పంచ్ పొన్నాల మహేష్.బండ దేవయ్య.నాయకులు స్వామి.నాగరాజుగౌడ్.సర్వోత్తమ్. సత్యం.మధు.రవీందర్.దేవేందర్ నాయక్.లింగం.దేవేందర్ యాదవ్. దేవరాజు.శ్రీనివాస్ చారి.శ్రీనివాస్. నర్సింలు.బాలయ్య.రాజు.శ్రీశైలం. శంకర్.నవీన్.పాల్గొన్నారు

## ఈనెల 11న యాదగిరిగుట్ట ట్రస్టు సభ్యులుగా ప్రమాణ స్వీకారోత్సవం...!

**- యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులుగా నియమితులైన డాక్టర్ లక్ష్మీ నారాయణ లకావత్‌కి ఆహ్వాన పత్రిక అందజేత...!!**





**జనగామ, జులై 8 :**
యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులుగా నియమితులైన... డాక్టర్ లక్ష్మీ నారాయణ లకావత్ కి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను ఆలయ అధికారులు, ప్రధాన అర్చకులు మర్యాదపూర్వకంగా అందజేశారు. డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ దంపతులకు అర్చకులు ఆహ్వానం పలికారు.ఈ నెల 11 న యాదగిరి గుట్టలో ప్రమాణ స్వీకారోత్సవం జరగనుంది.ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ నారాయణ లకావత్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆశీస్సులతో...ట్రస్ట్ బోర్డు సభ్యునిగా భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటం.

**- శిథిలావస్థలో పాపన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి.!**
**- కూలిపోతుందేమోనన్న భయంతో రోగులు..**
**- ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది.**
**- కొత్త భవనం, నిర్వహించాలని ప్రజలవిజ్ఞప్తి.**
**- ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తగినంత వైద్యులు సిబ్బంది అందుబాటులో ఉండాలి.**





**పాపన్నపేట,జూలై,8**
ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన పాపన్నపేట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్ సి) ప్రస్తుతం శిథిలావస్థలోకి చేరి ప్రమాదకరంగా మారింది. ఎప్పుడు ఏ క్షణంలో పైకప్పు పెచ్చులు ఊడిపడి ప్రమాదం సంభవిస్తుందోనన్న భయంతో రోగులు, వారి కుటుంబ సభ్యులు ఆసుపత్రిలోకి అడుగుపెట్టాల్సిన పరిస్థితి నెలకొంది.ఆసుపత్రి భవనం గోడలన్నీ పగుళ్లతో నిండిపోయాయి. పైకప్పు పూర్తిగా దెబ్బతిని వర్షం పడిన ప్రతిసారి నీరు కారుతోంది. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. చికిత్స కోసం వచ్చే గర్భిణులు, చిన్నారులు, వృద్ధులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. వైద్యం కోసం వచ్చిన రోగులు ఆసుపత్రిలోనే భయపడే పరిస్థితి ఉండటం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆసుపత్రి ఆవరణలో వర్షపు నీరు నిల్వ ఉండటంతో దోమలు, దుర్వాసన పెరిగి అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం కూడా నెలకొంది. ఒకవైపు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన ఆసుపత్రే మరోవైపు ఆరోగ్య సమస్యలకు కేంద్రంగా మారుతోందని గ్రామస్తులు అంటున్నారు. ఇద్దరు వైద్యులు ఉండాల్సిన ఈ ఆరోగ్య కేంద్రంలో ప్రస్తుతం ఒక్క వైద్యుడే సేవలందిస్తున్నారు. నర్సింగ్, ఇతర సిబ్బంది కొరత కూడా తీవ్రంగా ఉంది. తక్కువ మంది సిబ్బందితో వేలాది మంది ప్రజలకు వైద్య సేవలు అందించడం కష్టసాధ్యంగా మారిందని తెలుస్తోంది. అయినప్పటికీ అందుబాటులో ఉన్న వైద్యులు, సిబ్బంది ప్రాణాలను పణంగా పెట్టి సేవలు అందిస్తున్నారు.స్థానిక ప్రజలు పలుమార్లు అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లినా శాశ్వత పరిష్కారం కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రజల ప్రధాన డిమాండ్లుపాపన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెంటనే కొత్త భవనం నిర్మించాలి. శిథిలావస్థలో ఉన్న ప్రస్తుత భవనాన్ని వినియోగం నుంచి తొలగించి రోగుల భద్రతకు చర్యలు తీసుకోవాలి.ఇద్దరు వైద్యుల తో పాటు అవసరమైన అన్ని పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. ఆసుపత్రి ఆవరణలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచి వర్షపు నీరు నిల్వ కాకుండా చర్యలు చేపట్టాలి.రోగుల ప్రాణాల కంటే విలువైనది మరొకటి లేదు. అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి పాపన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిని ఆధునీకరించి ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## నేషనల్ స్పెల్ బీలో ప్రతిభ చాటిన తునికి ఆద్యశ్రీ



**హైదరాబాద్ , జూలై 8 (సుదీక్ష న్యూస్) :** హైదరాబాద్ గాంధీ నగర్ లోని ప్రిమ్ రోజ్ స్కూల్లో 5వ తరగతి చదువుతున్న తునికి ఆద్యశ్రీ జాతీయ స్థాయి నేషనల్ స్పెల్ బీ పోటీల్లో ప్రతిభ కనబర్చి మెడల్, ట్రోఫీతో పాటు రూ.500 నగదు బహుమతిని అందుకుని పాఠశాలకు, తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలిచింది.ఆద్యశ్రీ సాధించిన ఈ విజయాన్ని పురస్కరించుకుని ప్రిమ్ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు కష్టపడి చదివితే జాతీయ స్థాయిలో కూడా విజయాలు సాధించవచ్చని ఆద్యశ్రీ నిరూపించిందని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆద్యశ్రీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఆమె విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పాఠశాల ప్రతినిధులు తెలిపారు.

# జిల్లాలోని చారిత్రాత్మక ప్రదేశాలను అభివృద్ధిపరిచే దిశగా డి పీ ఆర్ రూపొందించాలి.

**- పర్యాటకులు. మెచ్చే చారిత్రాత్మక ప్రదేశాలకు నిలయం మెదక్**
**- రాష్ట్ర పర్యాటక శాఖ విడుదల చేసే నిధులతో మెదక్ టూరిజం సర్క్యూట్ కావడం తథ్యం**



**మెదక్,జూలై,8,)**
వడివడిగా అభివృద్ధి పనులు జరిగేలా పక్కా ప్రణాళికతో అధికారుల సమన్వయంతో పర్యాటక రంగ అభివృద్ధికి విశేష కృషి,జిల్లాలోని చారిత్రాత్మక ప్రదేశాలను అభివృద్ధిపరిచే దిశగా డి పీ ఆర్ రూపొందించాలని పర్యాటకులకు మెచ్చే టూరిజం సర్క్యూట్ ఏర్పాటు చేసే దిశగా ఒడి ఒడిగా అభివృద్ధి పనులు జరగాలని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ కార్యాలయంలో రాష్ట్ర టూరిజం శాఖ, జిల్లాలో వివిధ శాఖల అధికారులతో పర్యాటక అభివృద్ధి పనులపై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,మెదక్ జిల్లాలో పురావస్తు సంపద పరిరక్షణ, పర్యాటక రంగ అభివృద్ధికి సంబంధించి చేపట్టాల్సిన చర్యలు, అధికారతో సమీక్షించారు. పురావస్తు సంపద భద్రత, శాస్త్రీయ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. ముందుగా ఏడుపాయల వనదుర్గ భవాని అమ్మవారి దేవాలయ అభివృద్ధి ఇటీవల టూరిజం శాఖ ద్వారా మంజూరు చేసిన 07 కోట్ల రూపాయల వ్యయంతో కాటేజీల నిర్మాణం చేపట్టాల్సిన పనులపై టెంపుల్ మాస్టర్ ప్లాన్ అధికారులతో చర్చించి , సమగ్ర అభివృద్ధి ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు. ఆలయ చారిత్రక, పర్యాటక ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకొని అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టాలని సూచించారు.అనంతరం మెదక్ ఖిలా, పోచారం డ్యామ్, బారాకమాన్, గోల్ బంగ్లా, మిగతా చారిత్రాత్మక ప్రదేశాలు ప్రస్తుతం చేపట్టాల్సిన అభివృద్ధి, పరిరక్షణ పనుల డిపిఆర్ రూపొందించి తద్వారా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పురావస్తు, పర్యాటక శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలోని చారిత్రక, వారసత్వ ప్రదేశాల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.కిలాకోట అభివృద్ధికి 57 లక్షల రూపాయలు, అలాగే ఏడుపాయల టెంపుల్ కాటేజి నిర్మాణాలకు ఏడు కోట్ల రూపాయలు రాష్ట్ర టూరిజం శాఖ మంజూరు చేసిన విషయం మనందరికీ తెలిసిన విషయమైతే పనులు యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించే విధంగా టూరిజం శాఖ, ఇతర శాఖల సమన్వయంతో క్షేత్రస్థాయిలో సమస్యలను నివృత్తి చేసుకుంటూ ప్రజలను మమేకం చేస్తూ పర్యాటకులకు మెచ్చే విధంగా మెదక్ ను టూరిజం సర్క్యూట్ రూపొందించి రాష్ట్రంలోనే మెదక్ ను టూరిజం సర్క్యూట్ తల మానికంగా తయారుచేసి ముందు వరుసలో ఉంచేందుకు పటిష్ట ప్రణాళికతో చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి రమేష్ ,తెలంగాణ టూరిజం ప్రతినిధులు రామకృష్ణ, తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ డిప్యూటీ ఈ. ఈ శ్రీశైలం, కన్సల్టెన్సీలు అమృత, జిల్లా అధికారులు డీఎఫ్ఓ జోజి, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, డిపిఓ యాదయ్య, ఏడుపాయల టెంపుల్ ఈవో వీరేశం, సంబంధిత ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేటి సుదీక్ష
సమాజానికి సరైన దృక్పథం
SUDIKSHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

# పవన్‌కల్యాణ్ అభిమాని నిరంజన్ మృతి - 'ఓజీ-2' చూద్దామనే కోరిక నెరవేరకుండానే మృత్యు ఒడిలోకి!

హైదరాబాద్ ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు వీరాభిమాని అయిన హనుమకొండకు చెందిన పొనుగంటి నిరంజన్ (17) మృతి చెందారు. జన్యుపరమైన సమస్యల త అరుదైన వ్యాధితో సతమతమవుతూ, ఎదుగుదల లోపించి మంచా నికే పరిమితమైన నిరంజన్‌ను గత నెలలో ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ పరామర్శి ంచారు. ఇటీవల అతడి ఆరోగ్యం మరింత క్షీణించడంతో తల్లిదండ్రులు అతడికి మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ కు తీసుకువచ్చారు. హాస్పిటల్‌లోనే చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి నిరం జన్ కన్నుమూశారు. మరోవైపు నిరంజన్ కుటుంబా నికి ప్రముఖ నటుడు సోనూసూద్ వీడియో కాల్ ద్వారా పరామర్శించారు.ఆ కోరిక తీరకుండానే : నిరంజన్‌ను కలిసినప్పుడు పవన్ కల్యాణ్ ఎంతో ఆత్మీయంగా హత్తుకుని బాలుడికి ధైర్యం చెప్పారు. అతడితో సెల్ఫీ తీసుకున్నారు. నిరంజ న్‌కు తిరుమల శ్రీవారి ప్రసాదాన్ని అందజేశా రు. 'తనకు కుక్కపిల్లను పెంచుకోవాలని ఉందని' నిరంజన్ పవన్‌కల్యా ణ్‌తో చెప్పగా 'కొని పంపిస్తా చిన్నా' అంటూ హామీ ఇచ్చారు. అలాగే 'ఓజీ-2' సినిమా తీస్తే అందులో నువ్వే నా స్పెషల్ గెస్ట్' అని, కలిసి సినిమా చూద్దామని పవన్ కల్యాణ్ ఇటీవల నిరంజన్‌ను కలిసిన సందర్భంగా చెప్పారు. ఈలోపే ఇంత విషాదం జరగడం పవన్ అభిమానులను తీవ్రంగా



కలిచివేస్తోంది. నిరంజన్ కోరినవి వెంటనే అందించాల్సిందిగా పవన్ కల్యాణ్ తన టీం మెంబర్స్‌ను ఆదేశించారు. దీంతో పవన్ టీమ్, జనసేన కార్యకర్తలు హైదరాబాద్‌లోని డాగ్ ఫాంలో ఖరీదైన లాసా అప్సో జాతికి చెందిన కుక్కపిల్ల తో పాటు ట్యాబ్‌ను తీసుకువచ్చి నిరంజన్‌కు అందజేశారు. తల్లిదండ్రులు రాంగోపాల చారి, మానస చేతుల మీదుగా నిరంజన్‌కు అందించ`డంతో ఆ బాలుడి కళ్లల్లో అంతులేని ఆనందం కనిపించింది. తన అభిమాన హీరో తాను అడిగిన వెంటనే కానుకలు పంపారని నిరంజన్ ఎంతో సంబురపడ్డాడు. అడిగిన వెంటనే కుక్కపిల్లను, ట్యాబ్‌ను అందజేసిన పవన్‌కు నిరంజన్ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.నిరంజన్ కుటుంబానికి సోనూసూద్ పరామర్శ : నిరంజన్ మరణవార్త తెలుసుకున్న ప్రముఖ సినీ నటుడు సోనూసూద్ వీడియో కాల్ ద్వారా అతడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సాయం అందించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలిపారు. పవన్ కల్యాణ్ ఆర్థిక సాయం : ఈ నెల 17వ తేదీన ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ హనుమకొండలో పర్యటించారు. పట్టణంలోని హనుమాన్‌గర్‌లో జన్యుపరమైన వ్యాధితో బాధపడుతున్న నిరంజన్ అనే అభిమాని ఇంటికి వెళ్లి పరామర్శించారు. కదల్లేని స్థితిలో మంచా నికే పరిమితమైన నిరంజన్‌ను ఆప్యా యంగా పలకరించారు. అతడి తల్లిదండ్రులు పొనుగోటి రాంగోపాల్ - మానసతో మాట్లాడి నిరంజన్ ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. ఇది వరకు ఎక్కడ వైద్యం చేయిస్తున్నారనే వివరాల ను అడిగారు. నిరంజను కాపాడుకోవడానికి ఏయే అవకాశాలు ఉన్నాయనే విషయంపై ఆరా తీశారు. అనంతరం వైద్య ఖర్చుల నిమిత్తం బాలుడికి రూ.లక్ష ఆర్థిక సాయాన్ని అందించా రు.వేంకటేశ్వరస్వామి ఆశీస్సులను అందజేసి : తిరుమల వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి తెప్పించిన వస్త్రాన్ని నిరంజన్‌కు పవన్ కల్యాణ్ కప్పారు. స్వామివారి అక్షింతలు వేసి అతడిని ఆశీర్వదించారు. తర్వాత నిరంజన్? ఆరోగ్యంగా ఉన్న సమయంలో పవన్ కల్యాణ్‌ను అనుకరిస్తూ వేసిన డ్యాన్స్ వీడియోలను వీక్షించారు. అనంతరం నిరంజన్ ఆరోగ్యం బాగుపడాలని భద్రకాళి అమ్మవారి ఆలయంలో నిర్వహించారు.గుర్తుండిపోయేలా పవన్ నోట్ : బాలుడిని పరామర్శించిన పవన్ అతనికి చిరకాలం గుర్తుండిపోయేలా ఓ నోట్ రాసి ఇచ్చారు. 'ప్రియమైన నిరంజన్‌కు ప్రేమతో - దుర్గామాత ఆశీస్సులతో చల్లగా ఉండాలని కోరుకుంటున్నా' అని డైరీలో పవన్ కల్యాణ్ రాశారు. నిరంజన్ తల్లిదండ్రుల జీవనోపాధి గురించి అడిగి తెలుసుకున్నారు.జీవనోపాధి మరింత మెరుగుపర్చేందుకు : నిరంజన్ తండ్రి గతంలో కాకతీయ ఆస్పత్రి క్యాంటీన్‌లో పని చేసేవారని తెలిపారు. వారి జీవనోపాధి మరింత మెరుగుపర్చేందుకు క్యాంటీన్ పెట్టించాలని తెలంగాణ జనసేన నాయకులకు పవన్ కల్యాణ్ తెలిపారు. అయితే తనను పరామర్శించే క్రమంలో బాలుడు కుక్కపిల్ల బొమ్మను చూపి పెంచుకోవాలని ఉందని పవన్‌కల్యాణ్‌కు చెప్పాడు. దాంతో ఆయన హైదరాబాద్‌లోని డాగ్ ఫాంలో ఖరీదైన లాసా అప్సో జాతికి చెందిన కుక్కపిల్లను కొని పంపించారు. దీనితో పాటు సినిమాలు చూసుకునేందుకు వీలుగా సామ్‌సంగ్ ట్యాబ్‌ను బహూకరించారు.

## ముగిసిన తెలంగాణ ఉన్నత విద్యా మండలి ప్రతినిధుల బృందం జర్మనీ, స్విట్జర్లాండ్ పర్యటన



రామగిరి, జూలై 08 : తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో రాష్ట్రానికి చెందిన 35 మంది ప్రతినిధుల బృందం జర్మనీ, స్విట్జర్లాండ్ దేశాల్లో చేపట్టిన విద్యా అధ్యయన పర్యటన అత్యంత విజయవంతంగా ముగిసిందని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ తెలిపారు. జూన్ 28 నుండి జూలై 6 వరకు సాగిన ఈ విదేశీ పర్యటన తెలంగాణ ఉన్నత విద్యా రంగానికి సరికొత్త దిశను చూపించనుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ అధ్యాపక బృందం వీసీకి అభినందనలు తెలియజేసింది. అనం తరం పర్యటన వివరాలు, సాధించిన అభ్యస నాలను వీసీ మీడియాకు వివరించారు. అంత ర్జాతీయ ఖ్యాతి గల విద్యా సంస్థలైన యూ నివర్సిటీ ఆఫ్ గోట్టింగెన్, మ్యూనిక్, మెర్సిడెస్-బెంజ్ సెంట్రల్ ఫెసిలిటీ సెంటర్, యూనివర్సి టీ ఆఫ్ ఆఖెన్, ఓస్ట్నాలియా విశ్వవిద్యాలయా లను సందర్శించినట్లు తెలిపారు. ఈ సంస్థలలో అనుసరిస్తున్న ఉన్నత విద్య, పరిశోధనలు, వినూత్న బోధన పద్ధతులు, పరిశ్రమ--విద్యా రంగాల భాగస్వామ్యాలను క్షుణ్ణంగా పరిశీలిం చినట్లు వెల్లడించారు. రాబోయే రోజుల్లో అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలతో కలిసి ఆయా కార్యక్రమాల రూపకల్పనకు పర్యటన దోహద పడుతుందన్నారు.ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్ లు : విద్యార్థులు, బోధనా సిబ్బంది పరస్పర మార్పిడిట్విన్నింగ్ ప్రోగ్రామ్స్ : విదేశీ వర్సిటీలతో సంయుక్త విద్యా కోర్సులుసంయుక్త పరిశోధనలు : అంతర్జాతీయ స్థాయి రీసెర్చ్ ప్రాజెక్టుల నిర్వహణడిజిటల్ లెర్నింగ్ : ఆన్‌లైన్ లఅభివృద్ధిగ్రామీణ వర్సిటీలకు దిక్సూచిపరిమిత వనరులతోనే నాణ్యమైన విద్యను ఎలా అందించవచ్చో, డిజిటల్ టెక్నాలజీ ఆధారిత బోధన, పరిశోధనాభిముఖ పరిపాలన, కమ్యూ నిటీతో అనుసంధానాన్ని ఎలా సమర్థవంతంగా అమలు చేయాలో యూరప్ వర్సిటీలు మార్గదర్శకత్వాన్ని చూపాయని వీసీ కొనియాడారు. ప్రత్యేకంగా తెలంగాణలోని గ్రామీణ, అర్బన్-రూరల్ ప్రాంతాల్లో కొత్తగా ఏర్పాటవుతున్న విశ్వవిద్యాలయాలకు ఈ నమూనాలు ఎంతో ఉపయుక్తంగా నిలుస్తాయ న్నారు. ప్రాంతీయ అభివృద్ధి, సామాజిక న్యాయం, సమగ్ర పురోగతి సాధించడమే విద్యాసంస్థల కావాలని పిలుపునిచ్చారు.

## తెలంగాణలో కేంద్రమంత్రి జేపీ నడ్డా పర్యటన



హైదరాబాద్, జులై 8 :కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా (గురువారం) తెలంగాణలో పర్యటిం చనున్నారు. పలు కార్యక్రమాలకు ఆయన హాజరుకానున్నారు. ఈ మేరకు నడ్డా పర్యటన షెడ్యూల్ ఖరారైంది. రేపు ఉదయం 10:55 నిమిషాలకు శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకోనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు బీబీనగర్ ఎయిమ్స్‌కు వెళ్లనున్నారు. మధ్యాహ్నా ం 12 నుంచి 1:30 గంటల వరకు ఎయిమ్స్‌పై సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. 2:45 నుంచి బీబీనగర్ ఎయిమ్స్ నుంచి బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి బయల్దేరనున్నారు. మధ్యాహ్నం 3:30 గంటలకు బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి వెళ్లనున్నారు. మధ్యాహ్నం 3:30 నుంచి 5 గంటల వరకు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ముఖ్య నేతలతో నడ్డా కీలక సమావేశం నిర్వహించనున్నారు. సాయంత్రం 5:10 గంటలకు బీజేపీ రాష్ట్ర కార్యాలయం నుంచి తాజ్ డెక్కన్‌కు వెళ్లనున్నారు. సాయంత్రం 5:30 నుంచి 7 గంటల వరకు తాజ్ డెక్కన్‌లో మేధావులతో సమావేశం కానున్నారు. తాజ్ డెక్కన్ నుంచి 7:10 నిమిషాలకు బయలుదేరి రాత్రి 9 గంటలకు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి ఢిల్లీకి జేపీ నడ్డా వెళ్లనున్నారు.

# గ్రామ రెవెన్యూ అధికారి నుంచి జిల్లా రిజిస్ట్రార్‌గా వరుసగా 8 ప్రభుత్వ కొలువులు సాధించిన యువకుడు

హైదరాబాద్ : ఆ యువకుడిది కల్లుగీత కుటుంబం. ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా అహర్నిశలు శ్రమించాడు. తండ్రి స్ఫూర్తి ద్వారా పట్టుదలతో చదివి 2018లో వీఆర్‌వోగా ఉద్యోగం పొందాడు. ఆ తర్వాత ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, రైల్వే ఎస్సై, సీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్, రైల్వే జేఈ, రాష్ట్ర పోలీస్ శాఖలో సబ్ ఇన్‌స్పెక్టర్ ఇలా వరుస కొలువులు సాధించాడు. అంతేకాదు రాష్ట్రస్థాయిలో ఉన్నత కొలువైన గ్రూప్-1లో 36వ ర్యాంకు సాధించి జిల్లా రిజిస్ట్రార్‌గా ఎంపికయ్యాడు. మరి అతడు ఎలా సన్నద్ధమయ్యాడు? ప్రిపరేషన్? వెనకున్న ప్రణాళికలేంటో తెలుసుకునేందుకు అతడితో 'ఈనాడు ఈటీవీ భారత్'సంప్రదించింది.మీరు ప్రాథమిక, ఉన్నత విద్యను ఎక్కడ అభ్యసించారు నేను హనుమకొండలో పుట్టి పెరిగాను. స్థానిక తేజస్వి స్కూల్‌లో పదోతరగతి వరకు చదువుకు న్నాను. ఇంటర్మీడియట్, ఇంజినీరింగ్‌ను వరం గల్‌లోని ఎస్ఆర్ విద్యా సంస్థలో పూర్తి చేశాను.



ప్రభుత్వ ఉద్యోగాల కోసం అందరిలాగే మీరూ సన్నద్ధమయ్యారు. కానీ 8 కొలువులు ఎలా సాధించారు?నేను 2015లో ఇంజినీరింగ్ పూర్తి చేశాను. ఇలా బీటెక్ చేస్తూనే పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యాను. ఆ తర్వాత కూడా 2019 వరకు పూర్తిగా చదవుకే నా సమయం కేటా యించాను. ఈ సమయంలో ప్రభుత్వం ప్రకటిం చిన ఉద్యోగాలు రాస్తూ వచ్చాను. 2019లో శాఖల ఉద్యోగాల కోసం అవసరమైన కామన్? సిలబస్‌పై ఎక్కువ దృష్టి పెట్టాను. దీంతో పాటు మెం టార్స్ సూచనలు పాటిం చడం, కోచింగ్ సంస్థల్లో శిక్షణ తీసుకోవడం వల్ల విజయావక ాశాలు పెరిగాయి.మీరు లక్ష్యంతోనే ప్రభుత్వ ఉద్యోగం సాధించారాలేక ఇది మీ తల్లిదండ్రుల కలామా నాన్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి. ప్రస్తుతం పరకాలలో పోస్ట్‌మాస్టర్‌గా పనిచేస్తు న్నారు. మా నాన్న స్ఫూర్తితో నేను కూడా ఒక ఉన్నతమైన ప్రభుత్వ కొలువు సాధించాల నుకున్నాను. దీని కోసం బీటెక్ నుంచే కాంపిటేటివ్ ఎగ్జామ్స్ కోసం ప్రిపేర్ అవుతూ వచ్చాను.మొదట ఎస్సైగా విధులు నిర్వహిం చారు. ఇప్పుడు రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్నారు. ఈ రెండు ఉద్యోగాల అనుభవం ఎలా ఉంరెండు ఉద్యోగాలు పూర్తి భిన్నంగా ఉన్నాయి. నేను 019లో ఎస్సైగా ఎంపికై, ఐదు సంవత్సరాలు ఉమ్మడి వరంగల్‌లో వివిధ పోలీస్? స్టేషన్లలో పనిచేశాను. అయితే, ముందు నుంచే గ్రూప్? 1 ఉద్యోగాల పట్ల ఆసక్తి ఉండటంతో, 2024లో నోటిఫికేషన్ వెలువడగానే సంవ త్సరం పాటు సెలవు పెట్టి, పూర్తిగా చదవడానికే ఆదాయం అందించే శాఖలో, రోజూ రూ.కోట్ల లావాదేవీలతో సాగే ఈ సున్నితమైన ఉద్యోగం ఛాలెంజింగ్‌గా ఉంది.మీరు ఎంతకాలం ట్రైనింగ్ పూర్తి చేశారు ప్రస్తుతం ఎలా సాగుతోందిసాధారణంగా గ్రూప్1 ఉద్యోగ శిక్షణ ఒక సంవత్సరం పాటు ఉంటుంది. ఇందులో భాగంగా నేను ఇండిపెండెంట్ సబ్? రిజిస్ట్రార్‌గా వైరాలో మూడు నెలలు పనిచేశాను. ఆరు వారాలు ఫౌండేషన్? కోర్సు కూడా జరిగింది. సెప్టెంబర్‌లో హెడ్ ఆఫీసులో పనిచేయడంతో ఏడాది శిక్షణ పూర్తవుతుంది.

# నాకు మంత్రి పదవి ఇవ్వండి నీళ్లు ఎలా రావో చూస్తా

వరంగల్: గురుదక్షిణ చెల్లించేందుకే సీఎం రేవంత్ రెడ్డి నీళ్లను వదులుతున్నారని మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. కాళేశ్వ రంలో నీళ్లు ఉండి కూడా లిఫ్ట్ చేయకపోవడం క్రిమినల్ నెగ్లిజెన్స్ కిందకు వస్తుందన్నారు. ఇలాంటి వారిని ఉరితీసినా తప్పులేదన్నారు. నీళు ఉండి కూడా వరంగల్ జిల్లాకు అన్యాయం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. మంగళవా రం రేవంత్ రెడ్డి ప్రసంగం సొల్లు తప్ప, ఏదీ నిజం లేదని, అబద్ధాలకు చొక్కా తొడిగితే రేవ ంత్ రెడ్డిలా ఉంటుందని ఎద్దేవా చేశారు. అబ ద్ధాల్లో నోబెల్ ఇవ్వాల్సి ఉంటే రేవంత్‌కే ఇవ్వా లని సూచించారు.తుమ్మిడిహట్టి పేరిట రూ. 2, 328 కోట్లు తిన్నారు : కాంగ్రెస్ ఉన్నప్పుడే తుమ్మిడిహట్టికి ఒప్పందం అయినట్లు సీఎం చెప్పారని, తుమ్మిడిహట్టికి రూ. 6,500 కోట్లు ఖర్చుపెట్టినట్లు సీఎం చెబుతున్నారని, 8 ఏళ్లు కేంద్రం, రాష్ట్రం, మహారాష్ట్రలో కాంగ్రెస్ ప్రభు త్వాలే ఉన్నాయని హరీశ్ రావు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తుమ్మిడిహట్టిలో తట్టెడు మట్టి ఎందుకు తీయలేదు? ప్రశ్నించారు. పనులు చేయకుండా రూ. 2,328 కోట్లు తిన్నా రని, మట్నబిలైజేషన్ అడ్వాన్స్‌లు పేరిట కాంగ్రె స్ నేతలు రూ. 2,328 కోట్లు తిన్నారని ఆరోపిం చారు. తమ ప్రభుత్వం రాగానే మట్నబిలైజేషన్ అడ్వాన్స్ విధానాన్ని తొలగించామని, తుమ్మిడి హట్టికి అనుమతి ఇవ్వాలని మహారాష్ట్ర ఇరిగేషన్




మంత్రిని కలిశానని అన్నారు.కాంగ్రెస్ సీఎంలు కోరితేనే ఇవ్వలేదని, మీకు ఎలా ఇస్తామని ప్రశ్నించారని తెలిపారు. తుమ్మిడిహట్టి నిర్మాణానికి తాము అన్ని ప్రయత్నాలు చేశామని పేర్కొన్నారు. ప్రాజెక్టును కావాలని మార్చలేదని, నీటి లభ్యత తక్కువగా ఉన్నందున ప్రత్యామ్నాయం చూసుకోవాలని కేంద్రం లేఖ రాసిందని, నీళ్లు లేని చోట తుమ్మిడిహట్టి ప్రాజెక్టును కాంగ్రెస్ తలపెట్టిందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి అసత్య మాటలు మాట్లాడటం ఇప్పటికైనా మానాలని హితువు పలికారు."నీటిపారుదల మంత్రిగా నాకు 3 నెలలు అవకాశం ఇవ్వండి. నీళ్లు ఎలా రావో చూస్తా. కన్నెపల్లి నుంచి ఎల్లంపల్లి వరకు నీళ్లు తెస్తా. నీళ్లు తీసుకురాలేకపోతే రాజకీయాల నుంచి తప్పుకుంటా. ఈ మూడు నెలలపాటు జీతం, కారు, ఫ్యూన్, ఫ్యాన్ ఏమీ వద్దు. నాకు పదవులు ఏం కొత్త కాదు. 13 ఏళ్లు మంత్రిగా చేశాను" - హరీశ్‌రావు, మాజీ మంత్రిరాజీనామా చేస్తా : సీఎం తీరు దొంగే దొంగ అన్నట్లు ఉందని ఎద్దేవా చేశారు. తుమ్మిడిహట్టిని 152 మీటర్ల ఎత్తులో నిర్మించేందుకు మహారాష్ట్ర అనుమతి ఇచ్చిందని చెప్పారని, ఒకవేళ అనుమతి ఇచ్చింది నిజమే అయితే రేవంత్ రెడ్డి ఆ ఒప్పందాన్ని బయటపెట్టాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ఆ ఒప్పందాన్ని బయటపెడితే రాజీనామా చేస్తామని సవాల్ చేశారు. తుమ్మిడిహట్టి నిర్మిస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిందని, కాంగ్రెస్ వచ్చి రెండున్నరేళ్లు అయినా తుమ్మిడిహట్టి కోసం ఏం చేసిందని ప్రశ్నించారు. కాంగ్రెస్ డీఎన్ఏలోనే అవినీతి ఉందని విమర్శించారు. రేవంత్‌రెడ్డి టీడీపీలో ఉండగా జలయజ్ఞాన్ని ధనయజ్ఞం అని విమర్శించారని గుర్తు చేశారు. రేవంత్‌రెడ్డి పార్టీ మారగానే మాటమార్చారని వెల్లడించారు. మేడిగడ్డ వద్ద బ్యారేజీ కట్టవద్దని నిపుణులు చెప్పలేదని, మేడిగడ్డ వద్ద బ్యారేజీ వద్దని నిపు ణులు చెప్పినట్లు సీఎం అసత్యాలు చెబుతు న్నారని విమర్శించారు. తమ నివేదికను దృష్టిలో పెట్టుకునే మేడిగడ్డ నిర్మించినట్లు నిపుణులు అఫిడవిట్ ఇచ్చారని తెలిపారు. సీఎం చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. చిల్లర రాజకీయాల కోసం రైతులు, రాష్ట్ర ప్రయో జనాలు పక్కనపెట్టడం సరైనదేనా? నిలదీశారు. వ్యాప్కోస్‌ను చెఫ్‌తో పోలుస్తూ రేవంత్ రెడ్డి మాట్లాడారని, చేవెళ్ల-ప్రాణహిత ప్రాజెక్టు కోసం వ్యాప్కోస్‌ను తెచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వమేనని, చేవెళ్ల-ప్రాణహితకు వ్యతిరేకంగా లేఖలు వచ్చాయని, ప్రత్యామ్నాయం చూపాలని వ్యాప్కోస్‌ను కోరామని అన్నారు. నేడు రేవం త్‌రెడ్డి ప్రభుత్వం కూడా వ్యాప్కోస్‌కే పనులు అప్పగించిందని, రేవంత్ రెడ్డి పనులు అప్పగిస్తే కరెక్టు మేం చేస్తే తప్పా? అని ప్రశ్నించారు. "తుమ్మిడిహట్టి వద్ద 160 టీఎంసీలు లేవని సీడబ్ల్యూసీ నివేదిక ఇచ్చింది. మేడిగడ్డ వద్ద 240 టీఎంసీలు వాడుకోవచ్చని నివేదికలో పేర్కొంది. 160 టీఎంసీలు లేని దగ్గర ప్రాజెక్టు కట్టాలా? 240 టీఎంసీలు ఉండే దగ్గర ప్రాజెక్టు మేడిగడ్డ బ్యారేజీ నిర్మించాం. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 16 టీఎంసీలు. కాళేశ్వరం ప్రాజెక్టులో నీటి నిల్వ సామర్థ్యం 141 టీఎంసీలు. కొడంగల్-నారాయణపేట ప్రాజెక్టు అంచనా రూ. 1,400 కోట్ల నుంచి రూ. 4 వేల కోట్లకు పెంచారు" - హరీశ్‌రావు, మాజీ మంత్రిమోటార్లు ఇప్పుడు ఆన్ చేసినా నీళ్లు వస్తాయి :తప్ప వాస్తవం లేదని వివరించారు.

# కర్ణాటక, ఏపీ రాష్ట్రాల అక్రమ ప్రాజెక్టులు వెంటనే ఆపాలి



మహబూబ్‌నగర్ : కర్ణాటకలోని రాజోలి బండ డైవర్షన్ స్కీమ్ ను బీఆర్ఎస్ నాయకులు బుధ వారం పరశీలించారు. మాజీ మంత్రులు డా. సి. లక్ష్మారెడ్డి ,శ్రీనివాస్ గౌడ్ , ఉమ్మడి జిల్లా మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, నరేం దర్ రెడ్డి, జైపాల్ యాదవ్, ఎమ్మెల్సీ నవీన్ కు మార్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్, ఇతర నాయకులు రాజోలి బండను సందర్శించిన వారిలో ఉన్నారు.ఆ ర్డీఎస్ వద్ద కర్ణాటక, ఏపీ రాష్ట్రాలు తుంగభద్ర జలాల దోపిడీకి చేపట్టిన అక్రమ ప్రాజెక్టులు ) వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర నీటి వాటా కోల్పోతుంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైట్ కెనాల్ కట్టడానికి ప్రయత్నం చేసిందని ఆరోపించారు. గతంలో ఆర్డీఎస్ రైతుల కష్టాలు కేసీఆర్ పాదయాత్ర ద్వారా తెలుసుకున్నారని, వారికి ఇచ్చిన మాట ప్రకారం తుమిళ్ల లిఫ్ట్ పూర్తి చేశారని పేర్కొన్నారు.తుంగభద్ర జలాల దోపిడీతో ఆర్డీఎస్ ఆయకట్టు ఎడారిగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సీఎం సొంత జిల్లాకే మొదటగా అన్యాయం జరిగే అవకాశం ఉందని అన్నారు. కొడంగల్‌కు ఎన్‌వోసి కోసం ఏపీ, కర్ణాటక మిగతా ప్రాజెక్టులకు రేవంత్ ఎన్‌వోసీ ఇచ్చినట్లు సమాచారం తమకు ఉందని వెల్లడించారు. కొడంగల్ లిఫ్ట్ అనేది అనవసరమైన ప్రాజెక్ట్ అని పేర్కొన్నారు. పనికి రాని ప్రాజెక్ట్ కోసం తెలంగాణ హక్కులను కోల్పోతున్నామని తెలిపారు.శ్రీశైలం వరకు నీళ్లు వచ్చే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం కండ్లు మూసుకొని కూర్చుందని,మంత్రుల బృందం ఒకసారి వచ్చి చూడాలని, మహబూబ్ నగర్ హక్కులు కాపాడాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో తెలంగాణ హక్కుల కోసం పోరాడుతూనే ఉంటామని వివరించారు.


# బాన్సువాడ బాలికల హాస్టల్‌లో విద్యార్థిని ఆత్మహత్య



కామారెడ్డి : జిల్లాలోని బాన్సువాడ ఎస్సీ బాలికల హాస్టల్‌లో విద్యార్థిని ఆత్మహత్య కలకలం రేపుతుంది. హాస్టల్ గదిలో ఇంటర్ విద్యార్థిని అమృత ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మద్నూర్ మండలం లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన అమృత హాస్టల్‌లో ఉంటూ ఇంటర్ బైపీసీ ఫస్ట్ ఇయర్ చదువుతుంది.జ్వరం ఉందని కాలేజీకి వెళ్లకుండా ఉదయం హాస్టల్‌లోనే ఉండిపోయింది. విద్యార్థినిలు అమృత ఆత్మహత్య విషయాన్ని హాస్టల్ సిబ్బందికి సమాచారం అందజేశారు. దీంతో వారు పోలీసులకు, విద్యార్థిని కుటుంబ సభ్యులకు వివరించారు. కుటుంబ సభ్యులు హాస్టల్‌కు చేరుకుని ఆందోళన నిర్వహించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గందరగోళంగా సర్! ఎన్యూమరేషన్ ఫారాల్లో అన్నీ తప్పులే

హైదరాబాద్ :సాధారణ, మున్సిపాలిటీ ఎన్నికల్లో తప్పుల తడకగా ఉన్న ఓటర్ల జాబితా మాదిరిగా ఎన్యూ మరేషన్ ఫారాలు కూడా అలానే మారడంతో ఓటర్లు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే ఒకే కుటుంబ సభ్యుల్లోని ఓటర్లు వేర్వేరు బూత్‌లలో ఉంటుండగా తాజాగా పేర్లు ఒకరివి, ఫొటో మరొకరివి ప్రచురితం కావడం తో ఓటర్లు అయోమయానికి గురవుతున్నారు. మరోవైపు డబుల్? ఓటర్లు, చనిపోయిన ఓటర్లు, ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతం ఓటర్లకు సంబంధించిన ఎన్యూమరేషన్? ఫారాలు బీఎల్వోల దగ్గర ఉన్నాయి. ఆ ఓటరు ఓ కాలనీలో ఉండగా మరో ?కాలనీ బూత్?లో ఎన్యూమరేషన్? ఫారం ఉంది. అలాంటి ఓటర్లు



ఎన్యూమరేషన్ ఫారాలు ఎక్కడ ఉన్నాయో తెలియని గందరగోళం నెలకొంటుంది. కరీంనగర్ నగరంలో మంకమ్మతోటలో పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారంలో పేరు మహిళది ఉండగా ఫొటో వద్ద మాత్రం పురుషుడిది ప్రచురితమైంది. అయితే వాస్తవంగా ఓటరు గుర్తింపుకార్డు ఆధారంగా ఈ ఫారాలు రావాల్సి ఉండగా ఇందులోనూ ఫొటోలు తారుమారు ఎలా అవుతాయనది ప్రశ్నల్లానే మిగిలిపోతు న్నాయి.బీఎల్వోలకు దొరకని ఓటర్లు : ఇక్కడ బూత్‌స్థాయిలో ఉన్న ఓటర్లకు సంబంధించిన ఎన్యూమరేషన్ ఫారాల చిరునామాలు దొరక్క పోవడంతో బీఎల్వోలు ఇబ్బందులు పడుతున్నా రు. బూత్‌లకు, ఇంటి నంబర్లకు తేడా ఉండటంతో వాటన్నింటినీ ఎలా పంపిణీ చేయాలని తలలు పట్టుకుంటున్నారు. బీఎల్వోల వెంట బీఎల్ఏలు ఉంటే తప్ప సక్రమంగా పంపిణీ చేయడం సాధ్యం కావడం లేదనే అభిప్రాయముంది. చాలా చోట్ల రాజకీయ పార్టీలు నియమించుకున్న బూత్? లెవల్? ఏజెంట్లు క్షేత్రస్థాయిలో పని చేయడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.

# ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో శ్రేయస్ అయ్యర్ భారీ జంప్

ఒకపక్క టీమిండియా వరుస పరాజయాలు అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేస్తున్నాయి. మైదానంలో జట్టు సమష్టి వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. బౌలింగ్, బ్యాటింగ్ విభాగాల్లో సమన్వయ లోపం స్పష్టంగా తెలుస్తోంది. ఇలాంటి గడ్డు కాలంలోనూ భారత ఫ్యాన్స్‌కు ఒక చల్లని కబురు అందింది. తాజాగా విడుదలైన ఐసీసీ మెన్స్ టీ20 ర్యాంకింగ్స్‌లో భారత ఆటగాళ్లు, ముఖ్యంగా మిడిలార్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ సాధించిన ప్రగతి ఇప్పుడు క్రీడా వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. జాగ్రన్ (జ్ఞుస్త్రత్ఞుఅ) నివేదిక ప్రకారం.. తాజా ఐసీసీ ర్యాంకింగ్స్‌లో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. ఇందులో శ్రేయస్ అయ్యర్ ఏకంగా 425 స్థానాలు ఎగబాకి అందరినీ ఆశ్చర్యపరిచాడు. జట్టు వరుసగా ఓడిపోతున్న సమయంలో ఒక ఆటగాడు ర్యాంకింగ్స్‌లో ఇంత భారీ జంప్ చేయడం సాధారణ విషయం కాదు. మరోవైపు యువ సంచలనాలు ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ కూడా బ్యాటింగ్ జాబితాలో అగ్రస్థానాల్లో కొనసాగుతూ సత్తా చాటుతున్నారు. అయితే, అందరి దృష్టి మాత్రం అయ్యర్ అనూహ్య జంప్ పైనే పడింది. జట్టు ఓడిపోయినా అయ్యర్ ర్యాంక్ ఎలా పెరిగింది? అన్నది ఇప్పుడు సగటు అభిమాని మదిలో మెదులుతున్న ప్రశ్న. ఐసీసీ ర్యాంకింగ్స్ విధానం చాలా సంక్లిష్టమైన అల్గారిథమ్‌పై పనిచేస్తుంది. కేవలం మ్యాచ్ రిజల్ట్‌ను మాత్రమే ఇది పరిగణనలోకి



తీసుకోదు. పిచ్ స్వభావం, ప్రత్యర్థి బౌలర్ల నాణ్యత, జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు ఆడిన ఇన్నింగ్స్.. వీటన్నింటికీ అదనపు పాయింట్లు ఇస్తుంది. టాప్ ఆర్డర్ త్వరగా పెవిలియన్ చేరుతున్న సమయంలో శ్రేయస్ అయ్యర్ క్రీజులో నిలబడి జట్టుకు గౌరవప్రదమైన స్కోరు అందించే బాధ్యత తీసుకున్నాడు. ఇండియా హెరాల్డ్ విశ్లేషణ ప్రకారం.. ఇక్కడే అయ్యర్‌కు ఐసీసీ రేటింగ్స్ కలిసొచ్చాయి. భారీ సెంచరీలు చేయకపోయినా, ప్రెజర్ సిట్యువేషన్‌లో అతను సాధించిన పరుగులు, నిలకడైన స్ట్రైక్ రేట్ అతని రేటింగ్ పాయింట్లను అమాంతం పెంచేశాయి. ఓడిపోయిన మ్యాచ్‌లలో కూడా జట్టు స్కోరులో అతని వ్యక్తిగత కంట్రిబ్యూషన్ గణనీయంగా ఉండటమే ఈ 425 స్థానాల జంప్‌కు ప్రధాన కారణం. క్లిష్ట పరిస్థితుల్లో ఆడిన ఇన్నింగ్స్‌కు పాయింట్ల లెక్కింపులో అత్యధిక ప్రాధాన్యత దక్కుతుంది. బలమైన బౌలింగ్ లైనప్ ఉన్న జట్లపై ఆడే ఇన్నింగ్స్‌లకు కూడా ర్యాంకింగ్స్‌లో అదనపు రేటింగ్ దక్కుతుంది. ఇటీవల టీమిండియా ఆడిన మ్యాచ్‌లలో పిచ్‌లు బౌలర్లకు అనుకూలించాయి. ఇలాంటి కఠినమైన పిచ్‌లపై పేసర్లను, స్పిన్నర్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ అయ్యర్ చేసిన పరుగులు అతని ర్యాంక్ మెరుగుదలకు దోహదపడ్డాయి. డాట్ బాల్స్ శాతం తగ్గించుకుంటూ, సింగిల్స్, డబుల్స్‌తో స్ట్రైక్ రొటేట్ చేయడం ద్వారా అతను ఐసీసీ అల్గారిథమ్‌లో అత్యధిక మార్కులు కొట్టేశాడు. ఈ ర్యాంకింగ్స్‌లో శ్రేయస్ అయ్యర్‌తో పాటు ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మల ప్రదర్శన కూడా హైలైట్ అయింది. టాప్ బ్యాటింగ్ స్పాట్స్‌లో వీరు స్థిరంగా కొనసాగుతున్నారు.




# నాటింగ్ హామ్‌లో టీమిండియా ఘోర ఓటమి

ఇంగ్లాండ్‌తో మూడో టీ20 మ్యాచులో భారత్ చిత్తుగా ఓడిపోయింది. మంగళవారం నాటింగ్ హామ్ వేదికగా జరిగిన ఈ మ్యాచులో ఏకంగా 125 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్.. 7 వికెట్ల నష్టానికి 201 పరుగులు చేసింది. అనంతరం భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్.. 11.4 ఓవర్లలో 76 పరుగులకు కుప్పకూలింది. దీంతో టీ20ఐ చరిత్రలో రెండో అత్యల్ప స్కోరు నమోదు చేసింది. ఈ విజయంతో ఐదు మ్యాచుల సిరీస్‌లో ఆతిథ్య ఇంగ్లాండ్ తిరుగులేని 2-0 ఆధిక్యంలోకి వెళ్లింది. గత రెండు మ్యాచులలో టాస్ గెలిచిన భారత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ తొలుత బ్యాటింగ్ ఎంచుకున్నాడు. కానీ ఈ మ్యాచులో మాత్రం బౌలింగ్ ఎంచుకున్నాడు. తొలుత నిదానంగా ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లాండ్ ఆ తర్వాత ధాటిగా బ్యాటింగ్ చేసింది. తొలి ఓవర్ మెయిడెన్ చేసిన ఫిలిప్ సాల్ట్ చివర్లో బ్యాట్ ఝుళిపించాడు. 44 బంతుల్లో 70 పరుగులు చేశాడు. జోస్ బట్లర్ (36), సామ్ కర్రన్ (41) రాణించడంతో ఇంగ్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 201 పరుగులు చేసింది. భారత బౌలర్లలో హర్షిత్ రాణా 2, ప్రిన్స్ యాదవ్ 2, అక్షర్ పటేల్ 1 వికెట్ తీశారు. అనంతరం ఛేజింగ్ ప్రారంభించిన భారత్‌ను జోఫ్రా ఆర్చర్, జోష్ టంగ్ కోలుకోలేని దెబ్బ తీశాడు. అభిషేక్ శర్మ (10)ని జోష్ టంగ్ ఔట్ చేయగా.. జోఫ్రా ఆర్చర్ వైభవ్ సూర్యవంశీ (5 బంతుల్లో 13 రన్స్)ని బుట్టలో వేసుకున్నాడు. ఇషాన్ కిషన్ (13), శ్రేయస్ అయ్యర్ (5), అక్షర్ పటేల్ (10) కూడా స్వల్ప వ్యవధిలోనే ఔట్ అయ్యారు. దీంతో పవర్ ప్లే ముగిసేలోపే భారత్ ఐదు వికెట్లు కోల్పోయింది. తిలక్ వర్మ (3), హర్షిత్ రాణా (9), శివమ్ దూబె (2) కూడా విఫలం కావడంతో టీమిండియా 11.4 ఓవర్లలో 76 పరుగులకు కుప్పకూలింది. ఇంగ్లాండ్ బౌలర్లలో జోష్ టంగ్ 4 వికెట్లు, జోఫ్రా ఆర్చర్ 3 వికెట్లు తీశారు. ఆదిల్ రషీద్ 2, విల్ జాక్స్ ఒక వికెట్ పడగొట్టారు. ఈ విజయంతో ఇంగ్లాండ్ ఐదు టీ20ల సిరీస్‌లో 2-0తో తిరుగులేని ఆధిక్యంలోకి వెళ్లింది. నాలుగో టీ20 మ్యాచ్.. గురువారం జరగనుంది. నాటింగ్ హామ్ వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో టీ20లో భారత్ చిత్తుగా ఓడిపోవడం అభిమానులను షాక్‌కు గురి చేసింది. ఈ మ్యాచ్ అప్డేట్స్ గురించి తెలుసుకోవడానికి ఆసక్తి కనబర్చారు. దీంతో కీవర్డ్ 2 మిలియన్లకుపైగా సెర్చ్ వాల్యూమ్‌తో గూగుల్ ట్రెండ్స్‌లో టాప్‌లో నిలిచింది.

# సంజు శాంసన్ ఫామ్ కోల్పోయాడు

- అందుకే వైభవ్ సూర్యవంశీని జట్టులోకి తీసుకున్నాం
- టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ వెల్లడి

202 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో భారత్ కేవలం 76 పరుగులకే ఆలౌట్ కావడంతో, టీ20 ప్రపంచకప్ 2026 హీరో సంజు శాంసన్‌ను ప్లేయింగ్ ఎలెవన్ నుండి పక్కన పెట్టడంపై పెద్ద ఎత్తున ప్రశ్నలు వెల్లువెత్తాయి. ఈ వివాదాస్పద నిర్ణయంపై గంభీర్ స్పందిస్తూ.. జట్టు ఎంపిక విషయంలో తనకు, సంజు శాంసన్‌కు మధ్య పూర్తి స్పష్టత ఉందని, అయితే ఆ అంతర్గత సంభాషణను తాను బహిర్గతం చేయలేనని స్పష్టం చేశారు. టీ20 ప్రపంచకప్‌లో అద్భుతంగా



రాణించిన శాంసన్, ఆ తర్వాత ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనల్లో వరుసగా 5, 0, 1 పరుగులకే పరిమితమై ఫామ్ కోల్పోయాడు. అతని స్థానంలో 15 ఏళ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీని జట్టులోకి తీసుకున్నారు. మొదటి విషయం ఏంటంటే, సంజు శాంసన్‌కు జట్టులో తన పాత్ర గురించి ఎలాంటి స్పష్టత కావాలో, అది నా వైపు నుండి అతనికి ఇప్పటికే అందించబడింది. ఇది పూర్తిగా ఒక ఆటగాడికి, హెడ్ కోచ్‌కు మధ్య జరిగిన వ్యక్తిగత సంభాషణ, ఇది బయటకి రాదు. సంజు విషయంలో మాకు పూర్తి క్లారిటీ ఉంది. భారత్ తరపున అతను చేసిన ప్రదర్శన అసాధారణమైనది. కానీ, కొన్నిసార్లు ఒక నిర్దిష్ట ఆటగాడి ప్రస్తుత ఫామ్‌ను కూడా మనం పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. అతడు ఈ సిరీస్‌లో మళ్లీ ఆడే అవకాశాలు కూడా ఉన్నాయి' అని గంభీర్ స్పష్టం చేశాడు. టీమ్ కాంబినేషన్, ప్రస్తుత ఫామ్, ఫలితాల ఆధారంగానే ఈ మార్పులు చేయాల్సి వచ్చిందని గంభీర్ సమర్థించుకున్నారు. శాంసన్‌కు టీ20 ప్లాన్స్‌లో తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని చెబుతూనే, ప్రస్తుతానికి ఫామ్‌కు ప్రాధాన్యత ఇవ్వక తప్పలేదని కోచ్ తేల్చి చెప్పారు.

# ఇంగ్లండ్‌లో బౌలింగ్ చేయడం చాలా ఈజీగా అనిపిస్తుంది

## స్టార్ పేసర్ జోఫ్రా ఆర్చర్ కీలక వ్యాఖ్యలు

ఐపీఎల్ పిచ్‌లతో పోలిస్తే ఇంగ్లండ్ పరిస్థితులు బౌలర్లకు అనుకూలంగా ఉంటాయని స్టార్ పేసర్ జోఫ్రా ఆర్చర్ అన్నాడు. భారత్‌లో చిన్న బౌండరీలు, బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండే పిచ్‌ల వల్ల బౌలర్లకు తప్పులు సరిదిద్దుకునే అవకాశం ఉండదని, ఇంగ్లండ్‌లో మాత్రం పరిస్థితులు పూర్తిగా భిన్నంగా ఉంటాయని చెప్పాడు. ఇదే భారత బ్యాటర్లకు ఇబ్బందిగా మారిందని పరోక్షంగా వెల్లడించాడు. ఇంగ్లండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా మంగళవారం రాత్రి ట్రెంట్ బ్రిడ్జ్‌లో వేదికగా జరిగిన మూడో టీ20లో టీమిండియా 125 పరుగుల భారీ తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్‌లో జోఫ్రా ఆర్చర్ మూడు వికెట్లతో భారత్ పతనాన్ని శాసించాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన ఆర్చర్.. మ్యాచ్ అనంతరం మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.'ఇంగ్లండ్‌లో బౌలింగ్ చేయడం చాలా ఈజీగా అనిపిస్తుంది. ఐపీఎల్‌లో మాత్రం కొన్ని సందర్భాల్లో 200 పరుగులు కూడా సురక్షితం కాదు. కానీ ఇక్కడ బౌలర్లకు పరిస్థితులు కొంత అనుకూలంగా ఉంటాయి. పిచ్ నుంచి బౌన్స్ లభిస్తుంది. రాంగ్ డెలివరీని కూడా కొన్నిసార్లు ఫీల్డర్లు రక్షించగలరు. భారత్‌లో బౌలర్లు ఎలాంటి చిన్న తప్పు చేసినా వెంటనే భారీ షాట్ల రూపంలో శిక్ష పడుతుంది. అందుకే అక్కడ బౌలింగ్ చేయడం కఠినంగా ఉంటుంది. ఇంగ్లండ్ పిచ్‌లపై 200 పరుగులు సాధిస్తే విజయం దాదాపు ఖాయం. మా బౌలర్లు కొత్త బంతితో దాడి చేయగలిగారు. సరైన లైన్, లెంగ్త్ దొరికితే ఈ వికెట్‌పై వికెట్లు రావడం సహజం. ఐపీఎల్‌లో ఒక్కోసారి 200 పరుగులు చేసినా విజయం దక్కదు. కానీ ఇంగ్లండ్ పరిస్థితుల్లో బౌలర్లకు కాస్త వెసులుబాటు ఎక్కువగా ఉంటుంది.'అని జోఫ్రా ఆర్చర్ చెప్పుకొచ్చాడు. రాజస్థాన్ రాయల్స్ జట్టులో తన సహచరుడైన 15 ఏళ్ల భారత యువ సంచలనం వైభవ్ సూర్యవంశీతో సాగుతున్న పోరుపై కూడా ఆర్చర్ స్పందించాడు. మాంచెస్టర్ మ్యాచ్‌లో తొలి బంతికే తనను సిక్సర్ కొట్టిన వైభవ్‌ను, ఈ మ్యాచ్‌లో ఆర్చర్ 13 పరుగుల వద్ద పెవిలియన్‌కు పంపాడు. ప్రస్తుతం ఇద్దరి మధ్య పోటీ సమంగా ఉందని ఆర్చర్ సరదాగా అన్నాడు. 'ఇప్పుడు ఇద్దరం సమానమే. ఇంకా రెండు మ్యాచ్‌లు



మిగిలి ఉన్నాయి. చివరికి ఎవరు మెరుగ్గా రాణిస్తారో చూద్దాం.' అని నవ్వుతూ చెప్పాడు. ఈ మ్యాచ్‌లో జోఫ్రా ఆర్చర్ 29 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టగా.. మరో పేసర్ జోష్ టంగ్ 38 పరుగులకు 4 వికెట్లతో భారత్ పతనాన్ని శాసించాడు. ఈ ఇద్దరూ గంటకు 144 కిలోమీటర్ల వేగంతో బంతులు విసిరి, పిచ్ నుంచి లభించిన అదనపు బౌన్స్‌ను చక్కగా ఉపయోగించుకున్నారు. ఐర్లాండ్‌తో సిరీస్ ఓడిపోయిన శ్రేయాస్ అయ్యర్ సారథ్యంలోని భారత జట్టు.. ప్రస్తుతం ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 2-0తో వెనుకంజలో నిలిచింది. తొలి మ్యాచ్ వర్షం వల్ల రద్దు కాగా.. నాలుగో టీ20 మ్యాచ్ గురువారం బ్రిస్టల్‌లో జరగనుంది. ఈ సిరీస్ ఆశలు సజీవంగా ఉంచుకోవాలంటే భారత్ ఈ మ్యాచ్‌లో తప్పక గెలవాలి.

# క్వార్టర్ ఫైనల్స్‌కు దూసుకెళ్లిన అర్జెంటీనా!

2026 ఫీఫా ప్రపంచ కప్ క్వార్టర్ ఫైనల్స్‌కు దూసుకెళ్లేందుకు అర్జెంటీనా, ఈజిప్ట్‌ను 3-2 తేడాతో ఓడించింది. చివరి నిమిషాల్లో అర్జెంటీనా మ్యాచ్‌ను తమ వైపు తిప్పుకుంది. లియోనెల్ మెస్సీ, ఇతర అర్జెంటీనా ఆటగాళ్లు చివరి నిమిషాల్లో అద్భుతంగా ఆడారు. మహమ్మద్ సలాహ్ సారథ్యంలోని ఈజిప్ట్ జట్టు అర్జెంటీనా అభిమానులను ఉత్కంఠకు గురిచేసినా, సూపర్ 8లోకి వెళ్లడంలో విఫలమైంది. అర్జెంటీనా చివరిసారిగా 2018లో క్వార్టర్ ఫైనల్‌లో ఓడిపోయింది. 2026 ప్రపంచ కప్‌లో కూడా ఈజిప్ట్ మెస్సీ జట్టును ఓడించింది, కానీ లియోనెల్ మెస్సీ, క్రిస్టియన్ రొమెరో, ఎంజో ఫెర్నాండెజ్ అర్జెంటీనాను గెలిపించడంలో సహాయపడ్డారు. మ్యాచ్‌లో ఈజిప్ట్ తరపున తొలి గోల్ 15వ నిమిషంలో యాసర్ ఇబ్రహీం చేసి జట్టుకు 1-0 ఆధిక్యాన్ని అందించాడు. 67వ నిమిషంలో ముస్తఫా జికో రెండో గోల్ చేసి ఈజిప్ట్‌కు 2-0 ఆధిక్యాన్ని అందించాడు. 78వ నిమిషం వరకు ఈజిప్ట్ 2-0 ఆధిక్యంలోనే కొనసాగింది. ప్రపంచ కప్ వంటి అధిక ఒత్తిడి గల మ్యాచ్‌లలో గోల్స్ చేయడం కష్టం, కానీ 79వ నిమిషంలో క్రిస్టియన్ రొమెరో గోల్ చేయడంతో అర్జెంటీనా ఆశలు మళ్లీ చిగురించాయి. కేవలం నాలుగు నిమిషాల తర్వాత, లియోనెల్ మెస్సీ తన 21వ ప్రపంచ కప్ గోల్‌ను సాధించాడు. అయితే, అదే మ్యాచ్‌లో 19వ నిమిషంలో మెస్సీ పెనాల్టీని కోల్పోయాడు. ఆ క్షణంలో అక్కడి వాతావరణం ఎంతలా ఉందంటే, మొత్తం మైదానం నిశ్శబ్దంగా ఉండిపోయింది. మ్యాచ్ సమయం ముగిసే వరకు మ్యాచ్ 2-2తో సమంగానే కొనసాగింది. అదనపు సమయం తర్వాత, 93వ నిమిషంలో ఎంజో ఫెర్నాండెజ్ అర్జెంటీనా తరపున మ్యాచ్‌లో మూడో, నిర్ణయాత్మక గోల్‌ను సాధించాడు. అర్జెంటీనా డిఫెండింగ్ ఛాంపియన్‌గా ఫీఫా ప్రపంచ కప్ 2026లోకి అడుగుపెడుతోంది. మెస్సీ జట్టు ఇప్పుడు వరుసగా రెండో టైటిల్, మొత్తంగా నాలుగో టైటిల్‌ను కైవసం చేసుకోవడానికి కేవలం మూడు విజయాల దూరంలో ఉంది. క్వార్టర్ ఫైనల్స్‌కు చేరిన ఏడో జట్టుగా అర్జెంటీనా నిలిచింది. అంతకుముందు, ఫ్రాన్స్, మొరాకో, స్పెయిన్, బెల్జియం, ఇంగ్లాండ్, నార్వే ఇప్పటికే చివరి ఎనిమిది జట్లలో తమ స్థానాలను సురక్షితం చేసుకున్నాయి. క్వార్టర్ ఫైనల్స్‌లో అర్జెంటీనా ఇప్పుడు స్విట్జర్లాండ్, కొలంబియా మధ్య జరిగే రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్ విజేతతో తలపడుతుంది.



ఈ మ్యాచ్ సందర్భంగా, లియోనెల్ మెస్సీ ఒక తప్పు చేశాడు. నిజానికి, అంత కీలకమైన మ్యాచ్‌లో మెస్సీ పెనాల్టీని గోల్‌గా మార్చడంలో విఫలమయ్యాడు. 15వ నిమిషంలో ఈజిప్ట్ 1-0 ఆధిక్యం సాధించగా, 19వ నిమిషంలో అర్జెంటీనాకు పెనాల్టీ లభించింది. అయితే, మెస్సీ ఆ పెనాల్టీని మిస్ చేశాడు. ఆస్ట్రియాతో జరిగిన మ్యాచ్‌లో కూడా మెస్సీ ఒక పెనాల్టీని మిస్ అయ్యాడు. ఈజిప్ట్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా అదే జరిగినప్పుడు, స్టేడియం మొత్తం నిశ్శబ్దమైపోయింది. ప్రతి ఒక్కరూ, "ఓరి దేవుడా, మెస్సీ! నువ్వేం చేశావు?" అని ఆశ్చర్యపోయారు. ఆరు ప్రపంచ కప్ టోర్నమెంట్లలో మెస్సీ పెనాల్టీని గోల్‌గా మార్చడంలో విఫలమవడం ఇది నాలుగోసారి. లియోనెల్ మెస్సీ 2006లో తన ప్రపంచ కప్ అరంగేట్రం చేసాడు. అతను 2026లో తన ఆరో ప్రపంచ కప్‌లో ఆడుతున్నాడు. గత 20 ఏళ్లలో మెస్సీ పెనాల్టీని స్కోర్ చేయడంలో విఫలమవడం ఇది నాలుగవసారి. అతను ఆరు ప్రపంచ కప్‌లలో నాలుగు పెనాల్టీలను మిస్ అయ్యాడు. ప్రపంచ కప్‌లలో అత్యధిక గోల్స్ చేసిన రికార్డు మెస్సీ పేరిట ఉన్నప్పటికీ, నాలుగు పెనాల్టీలను మిస్ అయిన రికార్డు అతని కెరీర్‌పై చెరగని మచ్చగా కూడా